www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 12 జూన్ 2024

5

కోనసీమ



విద్యుత్ కాంతులతో ప్రభుత్వ కార్యాలయాలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. విభజన ఆంధ్రప్రదేశ్ మూడో ముఖ్యమంత్రిగా, ఎపి శాసన సభ 15వ ముఖ్యమంత్రిగా బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ కార్యాలయాలపై విద్యుత్ కాంతులు ఏర్పాటు నేపథ్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని తహాశీల్దార్ మండల పరిషత్‌లతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కళ్ల మిరుమిట్లు కమ్మే విధంగా విద్యుత్ కాంతులు ధగ ధగ వెదజల్లుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు పలువురు విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

జిల్లాకు మూడు మంత్రి పదవులు?

- పవన్, గోరంట్లకు దాదాపుగా పదవుల ఖరారు
- పరిశీలనతో దేవ వరప్రసాద్, ఆనందరావుల పేర్లు
- ఆనందోత్సాహాల్లో అనుచరులు


పవన్ కళ్యాణ్


గోరంట్ల బుచ్చియ్యచౌదరి


దేవ వరప్రసాద్


అయితాబత్తుల ఆనందరావు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్‌లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి ముగ్గురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉంది. పిఠాపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎంగా ఇప్పటికే బెర్తు ఖాయంగా కనిపిస్తుంది. దాంతో బాటు పరిశ్రమల శాఖ(చిన్న తరహా, భారీ), సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖలను పవన్‌కు కేటాయించే అవకాశం ఉంది. అలాగే సీనియారిటీ కోటాలో రాజమండ్రి రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరికి దాదాపుగా బెర్త్ ఖాయమైందని ప్రచారం సాగుతోంది. అటు అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, రాజోలు జనసేన ఎంఎల్ఎ దేవ వరప్రసాద్‌ల పేర్లు పరిశీలనలో ఉన్నట్టు తెలిసింది. వీరిద్దరిలో ఒకరికి బెర్త్ దాదాపుగా ఖరారైనట్టు ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన కేటాయింపులు జరిగాయి. పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక మంత్రి పదవి చొప్పున కేటాయింపులు జరిగినట్టు సమాచారం. కూటమిలో ముఖ్య భూమిక పోషించడంతో పవన్‌కు జనసేన అధినేతగా పదవి దక్కింది. ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురికి అమాత్య పదవులు దక్కడంతో వారి అభిమానులు, అనుచరులు, టిడిపి, జనసేన కార్యకర్తలు ఆనందోత్సాహాల్లో మునిగి తేలుతున్నారు. సామాజిక సమీకరణాలు నేపథ్యంలో చంద్రబాబు ఆచితూచి అడుగులు వేశారు. ప్రధాన సామాజిక వర్గాలకు అవకాశం కల్పించారు. జిల్లా వాసులు ఊహించిన విధంగానే కాపు, ఎస్సి, కమ్మ కోటాల్లో బెర్తలను కూర్పు చేయడంతో జిల్లాలో ఆయా సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

కమ్మ సామాజిక వర్గానికి చెందిన గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన రాజమండ్రి రూరల్ స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సీనియర్ల జాబితాలో ఆయన మంత్రి పదవిని ఆశిస్తున్నారు. 1982లో ఎన్‌టిఆర్ టిడిపి స్థాపించిన తరువాత సోదరుడు రాజేంద్రప్రసాద్ ప్రోద్బలంతో బుచ్చయ్యచౌదరి తెలుగుదేశంలో చేరారు. 1983, 1985లో టిడిపి నుంచి రాజమండ్రి ఎంఎల్ఎగా ఎన్నికయ్యారు. పార్టీ ఉత్తరాంధ్ర బాధ్యుడిగా, అధికార ప్రతినిధిగా, తూర్పుగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షునిగా పని చేశారు. 1987లో ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా నియమితులై 1989 వరకు పనిచేశారు. 1994లో మూడోసారి ఎన్నికై ఎన్‌టిఆర్ మంత్రి వర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పని చేశారు. 1999లో నాలుగోసారి రాజమండ్రి నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2014లో రాజమండ్రి రూరల్ ఎంఎల్ఎగా గెలిచినా 2014, 2016 మంత్రివర్గ విస్తరణల్లో చంద్రబాబు చోటు కల్పించకపోవడంతో అలిగిన ఆయన రాష్ట్ర, జిల్లా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. 2021లో చంద్రబాబు ఉదాసీన వైఖరిని నిరసిస్తూ రాజీనామా చేయగా స్వయంగా చంద్రబాబు రంగంలోకి దిగడంతో రాజీనామా విరమించుకున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో మరోసారి గెలుపొందిన బుచ్చయ్య ఈసారైనా మంత్రి పదవి ఇవ్వాలని పట్టుబడడంతో ఆయనకు అవకాశం దక్కనుంది.

కోనసీమ జిల్లా నుంచి రెండోసారి ఎంఎల్ఎగా గెలుపొందిన అయితాబత్తుల ఆనందరావుకు ఎస్‌సి కోటాలో మంత్రి పదవి దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. ఈయన అమలాపురం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే రాజోలు జనసేన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈయన కూడా ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు. జనసేనలో కీలకంగా వరప్రసాద్ వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతున్నారు.


ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వెంకటేశ్వరరావు

ఉపాధి కూలి రూ.300 చెల్లించాలి

ప్రజాశక్తి - రాజోలు

ఉపాధి హామీ పథకంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కనీసం రూ.300 కూలి చెల్లించాలని, రెండు పూటల మస్తర్లు రద్దు చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కడలి, బి.సావరం, ములిగిపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలతో వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు ఉదయం మస్తర్ వేసి నాలుగు గంటల తర్వాత మరో మస్తర్ వేయడం వల్ల ఈ వేసవికాలం ఎండలు తీవ్రత వల్ల ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని చెప్పారు. రెండోసారి మస్తరు వేసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా జిల్లాలోని ఐ.పోలవరం ముమ్మిడివరం, అమలాపురం, అంబాజీపేట, కాట్రేనికోన, రాజోలు తదితరు మండలాల్లో పని ప్రదేశాల్లో ఏ సదుపాయాలూ లేవని, ఏ గ్రామంలోనూ మెడికల్ కిట్లు, టెంట్లు సరఫరా చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధిస్తూ కూలీలకు ఉపాధి హామీ పథకాన్ని దూరం చేస్తోందని వాపోయారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకానికి రూ.రెండున్నర లక్షల కోట్లు కేవలం రూ.70 వేల కోట్లు మాత్రమే కేటాయించడం హాస్యాస్పదం అన్నారు. వేలకోట్లను అంబానీ, అదానీల కంపెనీలకు దోచి పెడుతున్న కేంద్ర ప్రభుత్వం కూలీల పొట్ట కొట్టిందన్నారు. ఎవరైనా ప్రమాదంలో చనిపోతే ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదనాన్రు. కనీసం రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 200 రోజుల పని దినాలను పెంచి రూ.600 కనీస వేతనం అమలు చేయాలన్నారు. పేస్లిప్పులు ఇవ్వాలని, మజ్జిగ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం చట్టం ప్రకారం జీతం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడి శ్రీరామ్మూర్తి, జిల్లా నాయకులు పొలమూరి శ్రీనివాస్, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు బుంగ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ సంఘం గౌరవాధ్యక్షునిగా బాపూజీ

ప్రజాశక్తి - ఆలమూరు

యుటిఎఫ్ సీనియర్ నాయకుడు కెవిఆర్ బాపూజీ ఆలమూరు తాలూకా పెన్షనర్స్ సంఘం గౌరవాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు యుటిఎఫ్ నాయకులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో సంఘం కార్యకలాపాలకు సహాయ సహకారాలు అందించేలా కృషి చేస్తారని తెలిపారు. ఆయనను అభినందించిన వారిలో యుటిఎఫ్ నేతలు వైవివి.రమణ, అద్దరి శ్రీనివాసరావు, పివివి.మూర్తి, మనోజ్ కుమార్, ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.



ధాన్యం బకాయిలు చెల్లించాలని రైతుల ధర్నా

ప్రజాశక్తి -మామిడికుదురు

రబీ పంటకు సంబంధించి ధాన్యం కొనుగోలు చేసి రెండు నెలలు కావస్తున్నా బకాయిలు చెల్లించకపోవడంపై మంగళవారం కౌలు రైతులు తహాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని, ఖరీఫ్ సాగుకు అనుకూలంగా పంట కాలువలు, డ్రెయిన్లు బాగు చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్ర రావు, జిల్లా కన్వీనర్ వెంకటేశ్వరరావు, తాటికాయల ఉదయ భాస్కర్, ధర్మరాజు, పర్వతాలు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణస్వీకారం ప్రత్యక్ష ప్రసారం

ప్రజాశక్తి-రామచంద్రపురం, అమలాపురం రూరల్

ముఖ్యమంత్రిగా చంద్రబాబు బుధవారం పదవీ ప్రమాణ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాటు చేసామని ఎంపిడిఒ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు అందాయని, మండల పరిషత్ సభ్యులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు అమలాపురం రూరల్ ఎంపిడిఒ ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని ఆయన కోరారు.

బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో కృష్ణవంశీ

ప్రజాశక్తి-కొత్తపేట

మండలంలోని వాడపాలెంకు చెందిన పెద్దింటి కృష్ణవంశీ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. చిన్నతనంలోనే ఒక పక్క చదువుతూ మరో పక్క సుద్దముక్క, సబ్బు బిళ్ల, పెన్సిల్ ముల్లు వంటి వాటిపై బొమ్మలు చెక్కడం విద్యుత్ బల్బులో అగ్గిపెట్టె, హిందూదేవాలయం, ఎర్రకోట, ఇండియా గేట్, బొమ్మలు తయారు చేయడం బియ్యపు గింజపై జాతీయ జెండా చెక్కడం వంటి ఎన్నో మైక్రోఆర్ట్స్ చేశాడు. అనేక రికార్డులు అవార్డులు సాధించాడు. గతంలో కరెంటు బల్బులో ఎర్రకోట, ఇండియాగేట్, హిందుదేవాలయం నమూనాలను తయారు చేసినందుకు మిరాకిల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పేరు నమోదు చేసినట్లు రికార్డ్స్ సంస్థ అధినేత తిమ్మిరి రవీంద్ర ధ్రువీకరణ పత్రం పంపినట్లు కృష్ణవంశీ తెలిపారు.

స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్

ప్రజాశక్తి-కొత్తపేట

మందపల్లి మందేశ్వర స్వామి వారిని డిప్యూటీ కలెక్టర్, కాకినాడ జిల్లా హౌసింగ్ పీడీ ఎన్‌వివి. సత్యనారాయణ మంగళవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, వేద పండితులు స్వాగతం పలికారు. అభిషేకం చేయించి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు.


స్వామిని దర్శించుకున్న డిప్యూటీ కలెక్టర్

మలేరియా నిర్మూలనపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి -మామిడికుదురు, ఉప్పలగుప్తం

ఆరోగ్య సమతుల్యత సాధన కోసం మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేయాలని లూటుకుర్రు పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ శైలజ, డాక్టర్ స్పందన పిలుపు ఇచ్చారు. లూటుకుర్రులో మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. దోమలను నిర్మూలన మలేరియా వ్యాధిని అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై పిహెచ్‌సి సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఉప్పలగుప్తం పిహెచ్‌సి ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ ఎల్.నాగార్జున ఆధ్వర్యంలో మలేరియా నివారణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా మలేరియా వ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించారు. దోమలు వద్ది చెందకుండా నిలువ నీటి ప్రదేశాలను గుర్తించి అరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా యూనిట్ ఆఫీసర్ వి.రాజ్ కుమార్, సిహెచ్‌ఒ, ఎం.విజయలక్ష్మి, హెచ్‌వి, జి.కమల, సూపర్‌వైజర్ చిట్టిబాబు, పిహెచ్‌సి సిబ్బంది ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

అంబాజీపేట ముక్కామల పిహెచ్‌సి వైద్యాధికారి ఎ.ఇంద్రావతి ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమలను నిర్మూలిద్దాం మలేరియా వ్యాధిని అరికడదాం, డ్రై డే- ఫ్రై డే పాటిద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ రవికుమార్, ఎస్‌యుఒ రాజబాబు, ఎంపిహెచ్‌ఎస్ రాధా నరసింహం, హెచ్ఎ ప్రసాద్ బాబు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.


అంబాజీపేటలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


ఎంఎల్ఎ సుభాష్‌ను అభినందిస్తున్న చంద్రరావు

టిడిపిలో బిసిలకు తగిన గుర్తింపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

బిసిలను తగిన విధంగా గుర్తింపు ఇచ్చింది టిడిపియేనని బిసి సంక్షేమ సంఘం నాయకులు రాయుడు చంద్రరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి గెలుపొందిన వాసంశెట్టి సుభాష్‌కు మంగళవారం ఆయన అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ మంచి సేవలు అందించి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు భవిష్యత్తులో బిసి రిజర్వేషన్లలో సుభాష్‌కు మంత్రి అయ్యే అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సుభాష్ గెలుపునకు కృషి చేసిన అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

టిడిపి, జనసేన విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - ఆలమూరు

సార్వత్రిక ఎన్నికల్లో కొత్తపేట ఉమ్మడి టిడిపి ఎంఎల్ఎగా బండారు సత్యానందరావును అఖండ మెజారిటీతో గెలిపించిన మండలంలోని చెముడులంక ప్రజానీకాన్నీ అభినందిస్తూ మాజీ మండల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ మంగళవారం భారీ ఎత్తున ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ముందుగా నాగిరెడ్డి సోదరులకు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. అనంతరం బాణాసంచాతో గ్రామంలో విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలుపుతూ ర్యాలీ ఆద్యంతం కేరింతల నడుమ నడిచింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విజయం ప్రజా విజయంగా వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నేతాజీ స్కూల్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి సత్యానందం, కొత్తపల్లి రాంబాబు, సిరంగుల సతీష్, అడబాల శ్రీను, నాగిరెడ్డి శ్రీను, తమ్మన సూర్యచంద్రం, లంకలపల్లి ఆంజనేయులు, గుండుమల్ల రాంబాబు, పాల్గొన్నారు.



విజయోత్సవంలో పాల్గొన్న టిడిపి, జనసేన నాయకులు

ఇంపిసెట్‌లో ఎడ్యుకేర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మామిడికుదురు

ఇఎపి సెట్‌లో ఎడ్యుకేర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ కె.మురార్జీ తెలిపారు. ఎస్‌కె.అమీనా స్టేట్ 477 అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్ర స్థాయిలో కె.పూజ 1879వ ర్యాంక్, ఎన్. తన్విసాయి 1956వ ర్యాంక్, జి.వల్లిశ్రీ 2649వ ర్యాంక్, సిహెచ్.జమిని 3206వ ర్యాంక్, ఎన్.లోహిత 3913వ ర్యాంక్, ఎ.వైష్ణవి 5896వ ర్యాంక్, కె.లిఖితాదేవి 7248వ ర్యాంక్, ఎ.ఎస్.ఎల్.ఎన్. రమ్య 8660వ ర్యాంక్, కె.పునీత్ 8796 ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. పటిష్టమైన ప్రణాళిక, అత్యుత్తమ బోధన వల్ల ఈ విజయం సాధ్యమైనదన్నారు. డైరెక్టర్ కె.సత్యవాణి మాట్లాడుతూ ప్రతిపోటీ పరీక్షల్లో ఎడ్యుకేర్ జైత్రయాత్ర కొనసాగించడం ఆనందదాయకమని అన్నారు. విజేతలను ఎడ్యుకేర్ అధినేతలు, ఉపాధ్యాయులు అభినందించారు.


ఎస్‌కె.అమీనా




హర్షిత్‌తో తల్లిదండ్రులు

రోలర్ స్కేటింగ్‌లో 'హన్షిత్' ప్రభంజనం

ప్రజాశక్తి - అంబాజీపేట

రాయ్‌పూర్‌లో నిర్వహించిన ఏడో నేషనల్ ర్యాంకింగ్ ఓపెన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్స్ పోటీలలో ఇసుకపూడికి చెందిన కుంచే హన్షిత్ రెండు విభాగాల్లో ప్రథమ స్థానం, తృతీయ స్థానాలు సాధించినట్టు కోచ్ చంటి కృష్ణ తెలిపారు. కానిస్టేబుల్ కుంకే రాజేష్, శ్వేత కుమారుడు చిన్న వయసులోనే ఎపి తరపున ఈ విజయం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, స్థానికులు, హర్షిత్‌ను అభినందించారు.

మురికి కూపాలుగా పంట కాలువలు

ప్రజాశక్తి - రాజోలు

పంట కాలువలు మురికి కూపాలుగా మారాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కడలి గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రధాన పంటకాలను పరిశీలించారు. పంట కాలువలో సెప్టిక్ ట్యాంక్ నుండి నేరుగా చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు చుట్టుప్రక్కల ఉన్న షాపుల నుంచి వాడే వ్యర్థ జలాలు ప్లాస్టిక్ బాటిల్స్ పంట కాలవల్లో పడేస్తున్నారని తెలిపారు. ప్రధాన పంట కాలువ మురుగు కాలువలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం ఈ వ్యర్థాలను పంట కాలువల్లోకి వదులుతున్న వారిపై తక్షణం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంతటి వ్యర్థాలను తొలగిస్తూ కష్టపడి పని చేస్తున్న ఉపాధి కూలీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఒక పక్క ఉపాధి హామీ పథకంలో పని దొరుకుతుందని సంతోషించాలో లేక ఈ వ్యర్థాలతో అనారోగ్యాలు బారిన పడుతున్నందుకు బాధ పడాలో అర్థం కావడం లేదని కూలీలు వ్యవసాయ కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రధాన పంటకాలువలన్నిటిలో ఇదే రకమైన పరిస్థితులు ఉన్నాయన్నారు. వారం రోజుల క్రితం కలెక్టర్‌కు పంటకాలువలు మరమ్మతులు చేయాలని వినతిపత్రం అందించినట్టు తెలిపారు. ఈ వ్యర్థ జలాలను సెప్టిక్ ట్యాంకుల నుంచి వచ్చే వ్యర్థాలనూ పంటకాలువల్లోకి వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇచ్చామని తెలిపారు.


మురికి కూపంగా మారిన పంట కాలువ


ఐఎస్‌ఒ గుర్తింపు పత్రంతో కళాశాల యాజమాన్యం

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు ఐఎస్‌ఒ గుర్తింపు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం స్థానిక శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు ఐఎస్‌ఒ గుర్తింపు పొందిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్.ఎన్ నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎస్‌ఒ గుర్తింపును 2027 మే చివరి వరకు పొడిగించారని అన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో రెండు ప్రతిభ అవార్డులు సాధించి ఎ-1 గ్రేడ్ కళాశాలగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మనోహర్, సేవారత్న కరాటం ప్రవీణ్, సంసోన్, శ్రావణ్ దిలీప్, వై.వరప్రసాద్, లక్ష్మి, దివ్య, ప్రసన్న, హేమ,బి శ్రీనివాస్, విజిత, విజయలక్ష్మి, జాన్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు


డివైడర్‌ను దాటి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన ఆర్‌టిసి బస్సు

కరెంటు స్తంభాన్ని ఢీకొన్న ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లిలో సింగరంపాలెం వెళ్లే కూడలి వద్ద జగ్గంపేట నుంచి రాజమహేంద్రవరం వైపు వెళు తున్న ఆర్‌టిసి బస్సు మోటార్ సైకిల్‌ను తప్పించే క్రమంలో డివైడర్‌ను దాటి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ఉన్న వ్యక్తి స్వల్ప గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో నిత్యం ప్రయాణికులు అనేక మంది ఉంటారు. అయితే అదే సమయంలో ప్రయాణికులు ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందజేశారు. గాయపడిన మోటార్ సైకిలిస్టును ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


వినతిపత్రం అందిస్తున్న దళిత నాయకులు

అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించాలి


ప్రజాశక్తి - అంబాజీపేట

కె.గంగవరం మండలం ఎర్ర పోతవరంలో అంబేద్కర్ విగ్రహానికి అవమానంపై దళిత నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విగ్రహాలకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ అందరివాడని, ఆయనను ఒక వర్గానికే పరిమితం చేయడం బాధాకరమని చెప్పారు. దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నెల్లి వెంకటరమణ, నూకపెయ్యి చిన్న, బివివి.సత్యనారాయణ, ఎన్.సుధాకరరావు, ఎన్.రవికుమార్, గోసంగి కుమారస్వామి, దళిత నాయకులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన ఎంఎల్‌ఎ వెంకట్రాజు

ప్రజాశక్తి -దేవరపల్లి

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి భారీ మెజారిటీతో గెలుపొందిన గోపాలపురం ఎంఎల్ఎ మద్దిపాటి వెంకట్రాజు మంగళవారం విజయవాడలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ సమావేశంలో పాల్గొన్న అనంతరం లోకేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లోకేష్ ఎంఎల్ఎ వెంకట్రాజుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



వినతిపత్రం అందిస్తున్న దళిత నాయకులు

వికలాంగులకు వితరణ

ప్రజాశక్తి -నిడదవోలు

రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో క్లబ్ మిడ్ టౌన్ అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తిమ్మరాజుపాలెంలో గల రోటరీ వద్ధాశ్రమానికి వికలాంగులు కూర్చొనేందుకు కుర్చీ, చేతికర్రను అందించారు. నిడదవోలు వాస్తవ్యులు కాకులపాటి సత్యం జ్ఞాపకార్థం కాకులపాటి శ్రీధర్, కుటుంబ సభ్యులు దీన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జి.వెంకటేశ్వరరావు, గల్లా రాజు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారం ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - తాళ్లపూడి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విజయ ఢంకా మోగించిన అనంతరం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూసేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేశామని ఎంపిడిఒ రమణ తెలిపారు. తాళ్లపూడి మండలంలోని బల్లిపాడు గ్రామంలో కాకర్ల రామయ్య కళ్యాణ మండపంలో ప్రమాణస్వీకారం చూసేందుకు అనువుగా భారీ తెర ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉండాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్నికల్లో ఓటమి చెందినా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు అండగా ఉండాల్సిన బాధ్యత నాయకులపై ఉందని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో జగన్మోహన్ రెడ్డిని వైసిపి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, డాక్టర్ సత్తి సూర్య నారాయణరెడ్డి, మేడపాటి షర్మిలరెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఫలితాల అనంతర పరిణామాలపై ఈ సందర్భంగా జగన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా అనపర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ చేస్తున్న దౌర్జన్యాలను, అరాచకాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సూర్యలో కలలు సాకారం


బాదంపూడి గణేష్, కరస్పాండెంట్

ప్రజాశక్తి - చాగల్లు

కన్నవారి కలలను సాకారం చేసేలే ఉత్తమ సూర్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో బోధన అందిస్తున్నామని స్కూల్ కరెస్పాండెంట్ బాదంపూడి గణేష్ తెలిపారు. ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ముందుంటున్నామని ఆయన అంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించి పలు విషయాలను ఆయన ప్రజాశక్తికి వివరించారు. స్కూలు స్థాపించినప్పటి నుంచి విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యనందిస్తూ కష్టపడకుండా ఇష్టపడి చదివేలా బోధన అందిస్తున్నామన్నారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకూ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. సులభతరమైన విధానంలో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధనా పద్ధతులను అవలంబిస్తున్నామన్నారు. ఇంటిగ్రేటెడ్ కార్యక్రమం ద్వారా విష పరిజ్ఞానాన్ని పెంచి పోటీపరీక్షలకు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రతి ప్రశ్నకూ అవలీలగా సమాధానం ఇచ్చేలా ప్రతి విద్యార్థినీ తయారు చేయడం తమ ప్రత్యేక అన్నారు. శిక్షణ పొందిన నైపుణ్య వంతమైన అధ్యాపక వర్గంతో తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. ఐఐటి శిక్షణతో పాటూ ఐసిఇ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ నైపుణ్యాలను పెంపొందిస్తున్నామన్నారు. విద్యతో పాటూ ఆటలకూ తగిన ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఆటల ఆడుకునేందుకు సువిశాల క్రీడా ప్రాంగణం ఉందన్నారు. ప్రతి రోజూ స్టడీ అవర్స్ నిర్వహిస్తామని చెప్పారు. హిందీ పరీక్షలకు సైతం శిక్షణ అందిస్తున్నామన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సుదీర ప్రాంతాలకు బస్సు సౌకర్యాలన్ని కల్పించామన్నారు.





:: స్కూల్ ప్రత్యేకతలు ::

- స్కూల్, ప్రతి తరగతి గదిలో సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ
- విశాలమైన తరగతి గదులు
- పరిశుభ్రమైన టాయిలెట్స్
- సాధారణ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్య
- డిజిటల్ క్లాసుల నిర్వహణ, విశాలమైన కంప్యూటర్ ల్యాబ్
- ఆరో తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ క్లాసులు
- బాలబాలికలకు విడివిడిగా హాస్టల్ సదుపాయం
- వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు
- హైస్కూల్ విద్యార్థులకు రిటైర్డ్ ప్రొఫెసర్లతో ప్రత్యేక క్లాసుల నిర్వహణ
- కరాటే, డ్యాన్స్‌లో శిక్షణ
- నర్సరీ విద్యార్థుల కోసం ప్రత్యేక ఆయాల ఏర్పాటు
- సుదూర ప్రాంతాలకు బస్సు సదుపాయం


ఎన్‌సిసి విద్యార్థులు



స్కూల్ బస్సులు

యానాం వార్తలు


ఆసుపత్రి గేటు వద్ద ఆందోళన చేస్తున్న యువకులు

మృతదేహంతో ఆసుపత్రి వద్ద ఆందోళన

ప్రజాశక్తి - యానాం

యానాం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో ఫ్రీజర్ పనిచేయకపోవడంతో మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలావున్నాయి..స్థానిక గిరియంపేట గ్రామానికి చెందిన గుబ్బల దుర్గాప్రసాద్(13) గోదావరి పాయలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. స్థానికులు ఆ మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే పోస్టుమార్టం నిమిత్తం ఆ మృతదేహాన్ని మార్చురీలోని ఫ్రీజర్‌లో భద్రపరచాల్సివుంది. అయితే ఫ్రీజర్ పనిచేయకపోవడంతో స్థానికులు ఆసుపత్రి డిడి రవిశంకర్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే సంబంధిత అధికారి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ ఐస్ తీసుకొస్తే మార్చురీలో భద్రపరుస్తామని, ఆసుపత్రిలో వస్తువులు పనిచేయకపోవతే తానేమీ చేస్తానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక యువకులు మృతదేహంతో ఆసుపత్రి ఎదుట ధర్నాకు దిగారు. పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. ఒక నెలలోపు ఫ్రీజర్లకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. అనంతరం వేరే ఫ్రీజర్ బాక్స్‌ను రప్పించి మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో యువకులు దయ, మున్నా, గణేష్, దుగ్గుదుర్తి అనిత పాల్గొన్నారు.


విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న మండల పరిషత్ కార్యాలయం

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ కాంతులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

నూతన ప్రభుత్వం కొలువు తీరనున్న వేళ ప్రభుత్వ కార్యాలయాలకు కొత్త కళ వచ్చింది. రాష్ట్రానికి నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో వెలిగాయి.

ప్రారంభం రోజునే స్టడీ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి - సామర్లకోట

పాఠశాలలు ప్రారంభించిన రోజునే స్టడీ కిట్లను అందజేయాలని జిల్లా సిఎంఒ చామంతి నాగేశ్వరరావు ఆదేశించారు. మండల పరిధిలో సిద్ధం చేసిన స్టడీ కిట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సంబంధించి షూ్యస్ కొలతలు ఎలా ఉన్నాయి అనే అంశంపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 పి.పుల్లయ్య, సిఆర్‌పిలు, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

విత్తన ఉత్పత్తి, శుద్ధిపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

విత్తన ఉత్పత్తి, విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. మంగళ వారం మండలం లోని కట్టమూరు గ్రామంలో జిల్లా వ్యవసాయ శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. కట్ట మూ రు అగ్రికల్చర్ అసిస్టెంట్ సిహెచ్.విజయ్‌దుర్గ రైతులకు విత్తన శుద్ధిపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఒక కిలో విత్తనాలకు 8 గ్రాములు సుడోమోనస్ కలిపి 24 గంటల తర్వాత పొలంలో వెదజల్లుకోవాలన్నారు. విత్తన శుద్ధి వల్ల వరి తొలి దశలో ఆశించే వేరు కుళ్ళు తెగులు, అగ్గి తెగులు మొదలైనవి నివారించవచ్చన్నారు. అవగాహన పెంచుకోవడం ద్వారా రైతులు విత్తనాలను సొంతంగా ఉత్పత్తి చేసుకోవచ్చన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా మేనేజర్ బర్రె నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి 150 మంది రైతులకు డిజిటల్ ఫామ్ స్కూల్ నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయం, వాతావరణం, పశువులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే 18004198800 టోల్ ఫ్రీ నెంబర్‌కు రైతులు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఏలేటి సుబ్బారావు, మేడిది శ్రీనివాస్, ఏలేటి సత్తిబాబు, అడపా సుబ్రహ్మణ్యం, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది యు.రమేష్‌బాబు పాల్గొన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సురేంద్ర

ఆరోగ్య సిబ్బందికి అవగాహన సదస్సు

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఎఎన్ఎం, ఆశా వర్కర్లకు అవగాహన సదస్సు జరిగింది. వైద్యాధికారి బి.సురేంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ డయేరియా సమయంలో ఒఆర్ఎస్ మరియు జింక్ వాడటం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు పరిశుభ్రత గా ఉంచుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు అందరూ తల్లి బిడ్డ (102) ఎక్స్‌ప్రెస్ సేవలను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జాతీయ టీకాల కార్యక్రమంలో అర్హులైన పిల్లలందరికీ టీకాలు అందజేసి నూరు శాతం ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ శర్మ, పిహెచ్ఎన్ బి.రూతమ్మ, హెచ్ఎస్ ఎ.చెల్లారావు, హెచ్‌వి పి.ఈశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇఎపి సెట్‌లో మోడరన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇఎపిసెట్‌లో మోడరన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. మోడరన్ అధినేత జివి.రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో కె.సుహర్షిత్ 461వ ర్యాంక్, పివివి.మేఘన 2506వ ర్యాంకు, ఎల్.నిఖిత దేవి 3746వ ర్యాంక్, పి.వినయశ్రీ 6222వ ర్యాంక్, పివివి.లక్ష్మీ దుర్గ 7152వ ర్యాంక్, ఎన్ఎస్‌టి.సంతోష్ 9055వ ర్యాంక్, డిఎస్.గురుదత్త 9838వ ర్యాంక్, ఒ.సత్యవతి 9889వ ర్యాంక్ సాధించారని వివరించారు. 25 వేలు లోపు 27 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. పటిష్టమైన ప్రణాళిక, అత్యుత్తమ బోధన వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ మాట్లాడుతూ.. పట్టణంలో ప్రతి పోటీ పరీక్షలో మోడరన్ జైత్రయాత్ర కొనసాగించడం ఆనందదాయకం అన్నారు. విజేతలను మోడరన్ అధినేత జివి.రావు, ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్, అకడమిక్ అడ్వైజర్ సిహెచ్.శ్రీనివాస్, మోడరన్ కాంపిటేటివ్ సెల్ స్టాఫ్, మోడరన్ ఇంటర్మీడియట్ సిబ్బంది, అభినందించారు.

కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

బేడ బుడగ జంగం కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పేర్ల దుర్గాప్రసాద్ కోరారు. గత ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమికి తాము పెద్ద ఎత్తున మద్దతు తెలిపామన్నారు. చంద్రబాబుపై తమకు నమ్మకం ఉందన్నారు. 2017లో బేడ బుడగ జంగాలకు జెసి శర్మ కమిషన్ వేసి న్యాయం జరిగే విధంగా కృషి చేశారని చెప్పారు. కుల ధ్రువీకరణ పత్రాల్లేక ఇబ్బంది పడుతున్నామని, తమ పిల్లలకు ప్రభుత్వ పథకాలు అందేలా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని ముగ్గ నాగేశ్వరరావు, ముగ్గ పెద్దిరాజు, చెన్నూరు రమణ, కళ్యాణం దుర్గరాజు కోరారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

పాతఇంజరం గ్రామ పంచాయితీ పరిధిలోనిఎదుర్లంక వారధి సమీపంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం మాల మహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీను ఆధ్వర్యంలో పలువురు దళిత నాయకులు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కె.గంగవరం మండలం ఎర్రపోతవరం లాకుల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పరిచిన దుండగులను చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ముసుగులో అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరుస్తుంటే దళిత సమాజం చూస్తూ ఊరుకోదన్నారు. మట్టా గగనవీరుడు, మోర్త చిన్న, శ్రీనివాసరావు, కన్నీడి సత్తిబాబు, యలమంచిలి సురేష్, కాశి ధర్మేంద్ర, కుంచే చినబాబు, గుత్తాల మురళి, పోతుల రాజు, కమిడి కిరణ్ కుమార్, కోరుకొండ మధు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోలీస్ పికెట్

ప్రజాశక్తి-రామచంద్రపురం


అంబేద్కర్ విగ్రహం వద్ద కొనసాగుతున్న పికెట్

కె.గంగవరం మండలం ఎర్రపోతవరం లాకుల వద్ద ఈ నెల 9న అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిన సంఘటనపై పోలీస్ పికెట్ కొనసాగుతోంది. సంఘటన జరిగిన రోజు నుంచి మంగళవారం వరకు పికెట్‌ను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రామచంద్రపురం సిఐ దొరరాజు, ఎస్ఐ జానీబాషా ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ కేసు చేదించేందుకు పోలీసులు అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారని తెలిపారు. టెక్నికల్‌గా దీనిపై మరింత లోతుగా విచారణ జరిపి త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని ఎస్ఐ జానీబాషా తెలిపారు.

ప్రమాదాలకు నిలయంగా సిసి రోడ్లు

ప్రజాశక్తి-మామిడికుదురు

నదీ తీర లంక గ్రామాల్లో వరదల సమయాలలో భారీ వర్షాల సమయాల్లో ప్రజలు ఇబ్బందులు గురి కాకుండా సిమెంటు కాంక్రీట్ రోడ్లు నిర్మించారు. ఈ రోడ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం వ్యవహరించడంతో అవి ప్రమాద నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. కోట్లు వెచ్చించి సింగిల్ లేన్, ఇంటర్మీడియట్, డబుల్ లేన్, సిసి రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రోడ్లకు రెండు వైపులా మీటర్ వెడల్పు గ్రావెల్ ఏర్పాటు చేయాల్సి ఉండగా వాటిని విస్మరించి కొన్నిచోట్ల మట్టితో బెర్మలు ఏర్పాటు చేసి, మరికొన్ని చోట్ల బెర్మలు గాలికి వదిలేశారు. ఆ బెర్ములు ఏర్పాటు అంచనా నిధులు స్వాహాకు పాల్పడ్డారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్లకు నాణ్యతకు సంబంధించి నిబంధనలు గాలికి వదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

రోడ్డు కుంగిపోయే పరిస్థితులు

ఈ రహదారి తూర్పు వైపు మీటరు లోతున మూడు కిలోమీటర్ల పొడవునా బెర్ములు వరద ఉధతిలో కోతకు గురై అగాధంగా మారింది. బెర్మును పటిష్ట పరచకపోతే భారీ వాహనాల రాకపోకల సమయంలో రోడ్డు కుంగిపోయే పరిస్థితులు నెలకొన్నాయి.

- బొంతు సూర్య భాస్కరరావు, మాజీ సర్పంచ్, అప్పనపల్లి.


వరద కోతకు గురైన సిసి రోడ్ బెర్మ్

అగాధం అంచున అప్పనపల్లి బాడవ సిసి రోడ్డు

గత ప్రభుత్వ హయాంలో మొల్లేటి వారి మెరక, అప్పనపల్లి బాడవ, ఉచ్చుల వారి పేట మీదుగా కరకట్ట సమీపం వరకూ రూ.కోట్లు వెచ్చించి సుమారు మూడు కిలోమీటర్ల మేర సిసి రోడ్డు నిర్మించారు. అప్పనపల్లి శివారు ప్రాంతమైన బాడవ, ఉచ్చులవారి ఎస్‌సి పేట, అరుంధతిపేట, వాసులకు ఎంతో ప్రయోజనం చేకూరింది. అంతే కాక లంక గ్రామాలైన పెదపట్నంలంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి వాసులు మండల కేంద్రమైన మామిడికుదురు చేరుకునేందుకు దగ్గర మార్గం కావడంతో ఇటీవల ఈ రహదారుల్లో రద్దీ ఏర్పడింది. నాలుగేళ్ల నుంచి వరుసగా వస్తున్న వరదలలో ఈ రహదారిపై నుంచి వరద నీరు పడమర నుంచి తూర్పు వైపు ప్రవహిస్తుండడంతో తూర్పు వైపు రహదారి మూడు కిలోమీటర్లు పొడవున మార్జిన్ కోతకు గురై అగాధాలుగా మారాయి. నాలుగేళ్ల నుంచి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో ఏ సమయంలో ఏ ముప్పు సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సింగిల్ లేన్ రోడ్డు కావడంతో ఒకపక్క రోడ్డు బెర్మ్ వరద ప్రవాహ వేగానికి రెండు నుంచి నాలుగు అడుగులు లోతు మేర కోతకు గురవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించే క్రమంలో అంచు దిగితే అగాధం కావడంతో ముప్పు పొంచి ఉందనని వాహనదారులు ఆందోళన చెందుచున్నారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు దష్టి సారించి బెర్ములు ప్రతిష్ఠపరచాలని విన్నవిస్తున్నారు.


అప్పనపల్లిలో బెర్ములు లేని సిసి రోడ్డు



రాతి కట్టతో బెర్ములు పటిష్ట పరచాలి

వరద ప్రభావిత గ్రామంలో సిసి రోడ్డు కావడంతో తాత్కాలిక చర్యలుతో కాకుండా రాతి కట్టతో బెర్ములు పటిష్ట పరచాలి. రాతి కట్టతో పటిష్ట పరచడం వల్ల వరదల సమయంలో మరింతగా కోతకు గురి కాకుండా సిసి రోడ్డు నాణ్యతకు రక్షణ కోసం నిలుస్తుంది. ఈ దిశగా అధికారులు దష్టి సారించాలి.

-మొల్లేటి శ్రీనివాస్, ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్, అప్పనపల్లి.